రాజన్నను దర్శించుకున్న ప్రముఖులు

దేవాదాయశాఖ,జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ప్రసాదాన్ని అందజేస్తున్న ఈవో

వేములవాడ టౌన్, నవంబర్ 16 : వేములవాడ రాజన్నను శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. రాజన్నను దర్శించుకున్న వారిలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో పాటు దేవాదాయశాఖ, జౌళి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, టూరిజం శాఖ ఎండీ హనుమంతు, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు,అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, ఈవో వినోద్‌రెడ్డి వారికి స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి, ప్రసాదాన్ని అందజేశారు.

ఆలయ అభివృద్ధి లక్ష్యం : మంత్రి పొన్నం

వేములవాడ టౌన్,నవంబర్ 16 : రాజన్న ఆలయ అభివృద్ధి కోసమే ఈ నెల 20 న వేములవాడకు సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట ఆలయ అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

'పది' విద్యార్థులపై శ్రద్ధ చూపాలి

విద్యార్థులను పరిశీలిస్తున్న డీఈవో రమేశ్ కుమార్

కోనరావుపేట, నవంబర్ 16 : పదో తరగతి విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా విద్యాధికారి రమేశ్ కుమార్ సూచించారు. మండలంలోని కొలనూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు పట్టికలతో పాటు విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న మెను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల తరగతి గదులను తిరిగి వారికి ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. పది విద్యార్థులు ప్రత్యేక తరగతులకు హాజరై పది పరీక్షల్లో వంద శాతం సాధించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీపతి శ్రీనివాస్, కుసుమ కుమారి, ఉపాధ్యాయులు ఉన్నారు.

తంగళ్లపల్లి పీహెచ్‌సీ పరిశీలన

సిరిసిల్ల రూరల్, నవంబర్ 16: స్టేట్ టాస్క్ ఫోర్స్ టీం తంగళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం సందర్శించారు. ఈ మేరకు డిప్యూటీ డైరెక్టర్ కృష్ణవేణి, జిల్లా వైద్యాధికారి వసంతరావు పాల్గొని ఆడిట్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహ, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED HELPERS
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All

CERTIFICATES MISSING
★I Dasari Ravinder father of Dasari Rahul. Residence of housing Board Colony with H.NO: MIG-1-129. Karimnagar. I taken Certificates of my son 1) No property Certificate (No:CS/1121/23,29/1/26) 2). No earning certicate (NO: 15/1121/23,29/1/24) 3).Unemployment Certificate (NO: C5/1121/2023 29/124) from MRO officie Karimnagar. I lost this Certificates where I am travelling from Kamman to Busstand. If anyone found please handover to me M:98853448421.
NTW-17374

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

మా ఇల్లు, భూమి మాకు ఇవ్వండి

- ఇల్లు లేదని సమగ్ర సర్వేలో పేరు నమోదు చేసుకోరా..?
- మిడ్‌మానేరులో మా రెండు ఇండ్లు పోయినయి.. మావి మాకు ఇవ్వండి
- సంకెపల్లిలో మిడ్‌మానేరు నిర్వాసితురాలు సుద్దాల రమ ఆవేదన
- సోషల్ మీడియాలో వీడియో వైరల్

వేములవాడ రూరల్, నవంబర్ 16: 'మాకు ఇల్లు లేదని 'సమగ్ర సర్వేలో అధికారులు మా పేరు నమోదు చేసుకుంట లేరు. ఇదెక్కడి కథ. మిడ్ మానేరులో పోయిన మా భూములు, ఇండ్లు మాకు ఇవ్వాలని, సర్వే వద్దు. ఇంకేం వద్దు' అని మండలంలోని సంకెపల్లికి చెందిన సుద్దాల రమ వాపోతున్నది. ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడిన శనివారం వీడియో సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నది. వివరాల్లోకి వెళితే.. సంకెపల్లికి చెందిన సుద్దాల రమ-పర్శరాములకు నాలుగు గుంట ల జాగలో రెండు ఇండ్లు ఉండేవి. మిడ్ మానేరు ప్రాజెక్టులో పోయాయి. పరిహారం ఆలస్యమైంది. వచ్చి డబ్బు లు బిడ్డల పెండ్లికి ఖర్చు చేసి ప్రస్తుతం రుద్రవరంలో కిరాయి ఉంటున్నది. అయితే సంకెపల్లిలోనే ఆధార్ కార్డు అడ్రస్ ఉంది. ప్రభుత్వం సమగ్ర సర్వే చేస్తుండడంతో సంకెపల్లికి వచ్చి తన పేరును సర్వేలో నమోదు చేసుకోవాలని రమ కోరగా, ఇంటి నంబర్ లేనిది నమోదు చేసుకోమని అధికారులు తెలిపారు. దీంతో సుద్దాల రమ ఆవేదన చెందింది. సోషల్ మీడియా

వీడియోలో ఆవేదన వ్యక్తం చేస్తున్న రమ

ద్వారా తన గోడు వెల్లబోసుకుంది. 'నాలుగు గుంటల జగ, ఇల్లు ముంపులో పోయింది. రుద్రవరంలో కిరాయి ఉంటున్నం. పరిహారం సరిగా రాక ఇబ్బందులు పడ్డం. సర్వేలో నా పేరు నమోదు చేసుకోమంటే ఇల్లు లేదని చేయలేదు. పది రోజులుగా అధికారుల చుట్టు తిరిగినా పట్టించుకోవడం లేదు. పింఛన్ లేదు. మా ఆయన తాళ్లు ఏక్కసాతానైత లేదు. ముంపులో పోయిన భూమి, ఇల్లు ఇస్తే మీ సర్వే వద్దు. మీరు వద్దు' అంటూ తన ఆవేదన వ్యక్తం చేసింది. సోషల్ మీడియాలో వీడియో వైరల్ కావడంతో ఉన్నతాధికారులు స్పందించారు. రమ కుటుంబ వివరాలను సర్వేలో నమోదు చేసుకున్నారు.

సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ పోటీలు

సిరిసిల్ల టౌన్, నవంబర్ 16 : జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని బతుకమ్మ ఘాట్ వద్ద సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ రన్నింగ్ పోటీలు నిర్వహించారు. 8,10,12 సంవత్సరాల బాల, బాలికలకు ట్రాక్ అండ్ ఫీల్డ్ రన్నింగ్ విభాగాల్లో జరిగిన పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మెరిట్ సర్టిఫికెట్స్‌తో పాటు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్‌ను అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బొజ్జ చంద్రశేఖర్ అందజేసి అభినందించారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను ఫిబ్రవరి 10న మంచిర్యాలలో నిర్వహించే తెలంగాణ సబ్ జూనియర్స్ రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వాహకులు, తదితరులు ఉన్నారు.

విపణీలో పోటీపడి అభివృద్ధి సాధించాలి

ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ): విపణీలో పోటీ పడుతూ వస్త్ర పరిశ్రమ దినదినాభివృద్ధి చెందాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని ఆడిటోరియంలో చేనేత జౌళీశాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్, కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా, అదనపు కలెక్టర్ ఖిమ్యానాయక్ ఆధ్వర్యంలో సిరిసిల్ల వస్త్ర ఉత్పత్తిదారులు, ఆసాములతో సమీక్షా సమావేశం నిర్వహించి, వస్త్ర పరిశ్రమకు ఇస్తున్న ఆర్డర్ల విషయమై చర్చించారు. ఈసందర్భంగా ఆది మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు 66లక్షల ఆర్వీఎం వస్త్ర తయారీ ఆర్డర్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల బాధ్యులకు ఏడాదికి రెండు చీరల చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకు డిజైన్ల రూపకల్పన పూర్తయినట్లు తెలిపారు. త్వరలో రూ.50 కోట్లతో వేములవాడలో యారన్ బ్యాంకు ఏర్పాటు చేస్తున్నామని, 80 శాతం క్రెడిట్‌పై యారన్ అందజేస్తామన్నారు. ఈనెల 20న రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నూలు బ్యాంకును ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మార్కెట్‌లో వస్తున్న నూతన వస్త్ర తయారీలో ఆధునికత వైపు అడుగులు వేస్తూ అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని చేనేత జౌళీశాఖ ముఖ్య కార్యదర్శి శైలజరామయ్యర్ యజమానులకు పిలుపు నిచ్చారు. ఏడాదిలో ఆరు నెలల వరకు ఉపాధి కల్పించేలా పక్కా ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు. వస్త్ర పరిశ్రమకు రావాల్సిన రూ 200ల కోట్లను విడుదల చేశామని, యారన్ సబ్సిడీ త్వరలో విడుదల చేస్తామన్నారు. సమావేశంలో టెస్కో జీఎం అశోక్ రావు, టెక్స్‌టైల్స్ ఏడీ మిట్టకోల సాగర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేల్ముల స్వరూపరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

వేములవాడ టౌన్ , నవంబర్ 16 : ఈ నెల 20న సీఎం రేవంత్‌రెడ్డి రాజన్న ఆలయ అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వస్తుండడంతో పట్టణంలోని గుడి చెరువు ఆవరణలో సీఎం పర్యటన ఏర్పాట్లను శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దేవాదాయ శాఖ, జౌళి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, కమిషనర్ శ్రీధర్, టూరిజం శాఖ ఎండీ హనుమంతు, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా హెలీప్యాడ్, సభ ప్రాంగణాన్ని, పార్కింగ్ స్థల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ సీఎంతో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ హాజరుకానున్నట్లు తెలిపారు. సభకు జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో దేవాదాయశాఖ స్థపతి వల్లి నాయగం, రాజన్న ఆలయ ఈవో వినోద్‌రెడ్డి, ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్ మహేశ్‌కుమార్, అధికారులు, నాయకులు ఉన్నారు.

ఇతరులకు పురుగుమందులు విక్రయించొద్దు

యజమానులతో మాట్లాడుతున్న సీఐ వీర ప్రసాద్

వేములవాడ, నవంబర్ 16 : రైతులకు కాకుండా ఇతరులకు పురుగుమందులు విక్రయించొద్దని సీఐ వీరప్రసాద్ ఆదేశించారు. శనివారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫర్టిలైజర్స్ దుకాణాల యజమానులతో ఆయన ఎస్సీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేర కు.. సమావేశమయ్యారు. ధ్రువీకరణ పత్రా లు లేకుండా ఇతరులకు పురుగుమందులు విక్రయించరాదని తెలిపారు. క్షణికావేశంలో కొందరు పురుగు మందులు కొనుగోలు చేసి, ప్రాణాలు తీసుకుంటున్నందున విక్రయించొద్దన్నారు. ఎస్ఐలు రమేశ్, అంజయ్య, దుకాణాల యజమానులు ఉన్నారు.

గ్రూప్-3 పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్

వేములవాడ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్వహించే గ్రూప్ త్రీ పరీక్షల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని సీఐ వీరప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు ముగిసే వరకు మూసివేయాలని హెచ్చరించారు.

బాధిత కుటుంబాలకు చల్మెడ పరామర్శ

చందుర్తి: మహేశ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న చల్మెడ

చందుర్తి, నవంబర్16 : మండలంలోని జోగాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గరిదే మహేశ్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను శనివారం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు పరామర్శించారు. అయన వెంట మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్ రావు, మాజీ ఏఎంసీ చెర్మన్ దప్పుల అశోక్, మాజీ సర్పంచ్ పర్శరాములు, నాయకులు పెగ్గర్ల రమేశ్ రావు, వరికల బాపురావు, అమరబండ జలెందర్, వరికేల శ్యామ్ రావు, భూతాల రాకేశ్, తిప్పారపు తిరుపతి, శంకర్, చంద్రు, వీరేశం ఉన్నారు.

రుద్రంగి, నవంబర్ 16 : మండలకేంద్రంలో పలువురు బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు శనివారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన సనుగుల గోవర్ధన్, వోద్యారపు మోహన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాలను నాయకులతో కలిసి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు పరామర్శించారు. సనుగుల పీఏసీఎస్ చెర్మన్ జలగం కిషన్‌రావు, నాయకులు మహేశ్, అశోక్, రాజేశం, ఆనందం, దుబ్బ రవి, గణేశ్, ప్రశాంత్, దయ్యాల నారాయణ, గంగారెడ్డి, నరేశ్, పెద్దులు, కొండయ్య పాల్గొన్నారు.

పాఠశాలలో స్వయం పాలన

ముస్తాబాద్, నవంబర్ 16 : మండలంలోని మద్ధికుంట యూపీఎస్ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బోధన చేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. పాఠశాల హెచ్ఎం బాపురెడ్డి, అంజిరెడ్డి, చంద్రమౌళి , బాపురెడ్డి, సుమలత, కన్నయ్య పాల్గొన్నారు.

విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఘనంగా మండల పూజా మహోత్సవం..

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 16 : అల్మాస్‌పూర్‌లోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రీను గురుస్వామి ఆధ్వర్యంలో మండల పూజా మహోత్సవాన్ని ఘనంగా జరిపారు. శనివారం ఉదయం 5 గంటల నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. సంక్రాంతి పర్వదినం వరకు పూజా కార్యక్రమాలు ఉంటాయని ఆలయ పూజారులు తెలిపారు.

రథోత్సవంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

ఘనంగా లక్ష్మీ నర్సింహా స్వామి రథోత్సవం

రుద్రంగి, నవంబర్ 16 : మండలకేంద్రంలోని లక్ష్మీనర్సింహాస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి రథోత్సవం శనివారం శోభాయమానంగా జరిగింది. ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి ఆలయం నుంచి ప్రారంభమైన ఊరేగింపు గ్రామ పురవీధుల గుండా కొనసాగింది. లక్ష్మీ నర్సింహస్వామి వారి రథానికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి ఇందిరాచౌక్ అక్కడి నుంచి స్వామి వారి రథం కోవెళకు చేరింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమురె శంకర్, మాజీ జడ్పీటీసీ మీనయ్య, నాయకులు రాజేశం, శ్రీనివాస్, లచ్చిరెడ్డి, నారాయణ, అభిలాష్, గంగాధర్, గగన్, లింగం, శ్రీనివాస్, నారాయణ పాల్గొన్నారు.

డబ్బులు డిమాండ్ చేసినందుకు రిమాండ్

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 16: అంగన్‌వాడీ టీచర్‌ను డబ్బులు డిమాండ్ చేసినందుకు బొప్పాపూర్‌కు చెందిన యూట్యూబర్ బెస్త నరేశ్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. బొప్పాపూర్‌కు చెందిన నీరటి భవానీ అనే అంగన్‌వాడీ టీచర్‌ను పిల్లలకు వచ్చే కోడి గుడ్లు, బియ్యంతో పాటు డబ్బులివ్వాలని డిమాండ్ చేస్తూ ఇవ్వక పోతే న్యూస్ రాసి ఉద్యోగం నుంచి తీయించి వేస్తానని బెదిరించినట్లు భవానీ ఠాణాలో ఫిర్యాదు చేసింది. దీంతో నరేశ్‌పై కేసు నమోదు చేసి, అతని ఇంటి వద్ద అరెస్టు చేసి, 15 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రమాకాంత్ చెప్పారు.

ఆకట్టుకున్న విద్యార్థుల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

ఇల్లంతకుంట, నవంబర్ 16 : మండల కేంద్రంలోని కేరళ మాడల్ పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా శనివారం విద్యార్థులు నిర్మించిన విజ్ఞానిక పరికరాలను సైన్స్ ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మహేశ్ చంద్ర, రహీంఖాన్‌పేట ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుడు గుడెల్లి అంజన్న న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వమే ఉన్నట్లైతే అది భవిష్యత్‌లో పరిశోధన చేయడానికి పునాది అవుతుందన్నారు. విద్యార్థులు నూతన అంశాలతో ప్రత్యేకతను సాటుకునేలా పరికరాలను తయారు చేయడానికి కృషి చేయాలన్నారు.

పిచ్చి కుక్క కోసం గాలింపు

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 16: మండలంలో ఓ పిచ్చికుక్క స్వైర విహారం చేసి, 20 మందిపై దాడి చేసినందుకు మూడు గ్రామాల పారిశుధ్య సిబ్బంది సదరు కుక్క కోసం గాలింపు చర్యలు చేపట్టారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 11 గంటల వరకు నారాయణపూర్, రాగట్లపల్లిలో 6 గురిపై దాడి చేసి, రాత్రి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వేణుగోపాల స్వామి రథోత్సవ జాతరలో ప్రవేశించి, అడ్డు వచ్చిన 14 మందిపై దాడి చేసింది. ఈ క్రమంలో వారికి సీహెచ్‌సీలో చికిత్స అందించి, సిరిసిల్ల ఏరియా దవాఖానకు తరలించారు. దీంతో పరిస్థితి తీవ్రతను గమనించిన నారాయణపూర్, రాగట్లపల్లి, ఎల్లారెడ్డిపేట పారిశుధ్య సిబ్బంది పిచ్చి కుక్కను పట్టుకునేందుకు ఉదయం నుంచి గాలించినప్పటికీ ఆచూకీ దొరకలేదు.

మహా పాదయాత్రను విజయవంతం చేద్దాం

గంభీరావుపేట, నవంబర్ 16 : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్రను విజయవంతం చేద్దామని జిల్లా బాధ్యులు మల్యాల రాజవీర్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ చేపట్టిన మహా పాదయాత్ర 19వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లాకు చేరుకుంటుందన్నారు. మండలం నుండి అధిక సంఖ్యలో విచ్చేసి మహా పాదయాత్రకు తమ మద్దతు తెలుపాలన్నారు. మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజు, మాజీ ఎంపీటీసీ ఎగదండి స్వామి, నేతలు దోసల ఉపేందర్, బాలయ్య, రాజనర్సు, భిక్షపతి, చింతకింది స్వామి, పిట్ల రాజశేఖర్, రమేశ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన..

వేములవాడ రూరల్, నవంబర్ 15 : మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు క్షేత్ర పర్యటన నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రామలింగేశ్వర శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ బీఎస్సీ డిజైన్, టెక్నాలజీ డిపార్ట్‌మెంట్ విద్యార్థులు సిరిసిల్లలోని పెద్దూరులోని దిగ్రీన్ నీడిల్, గోకుల్‌దాస్ ఇమేజ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో క్షేత్ర పర్యటన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డిజైనింగ్ నుంచి తుది ఉత్పత్తి, గార్మెంట్ తయారీ ప్రక్రియ అనుభవాన్ని విద్యార్థులకు వివరించారు. 26 మంది విద్యార్థులు, ముగ్గురు అధ్యాపకులు క్షేత్ర పర్యటనలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో ఉపాధ్యాయులు ఫాజియాభాను, పల్లవి ఉన్నారు.

పాలమూరు నుంచే కాంగ్రెస్ పతనం

బీఆర్ఎస్‌వై పట్టణాధ్యక్షుడు మనోజ్‌కుమార్

సిరిసిల్ల టౌన్, నవంబర్ 16 : పాలమూరు జిల్లాలో రైతుల తిరుబాటు నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ పతనం మొదలైందని బీఆర్ఎస్ యువజన విభాగం పట్టణాధ్యక్షుడు సుంకపాక మనోజ్‌కుమార్ విమర్శించారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిన ప్రభుత్వం పేద ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. మూసి ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చిందని ఆరోపించారు. పాలమూరు జిల్లాలో రైతులు ఏ విధంగా తిరగబడ్డారో రాబోవు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు తిరగబడుతారన్నారు. కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, వ్యవసాయ రంగానికి కల్పించిన ప్రాధాన్యతతోనే గత పదేండ్లలో వలసలు నిలిచిపోయాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వలసలు మళ్లీ మొదలయ్యాయని వాపోయారు. బీఆర్ఎస్ యూత్ నాయకుడు వరుణ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడం చేతగాకనే బీఆర్ఎస్ నేతలపై కేసులు పెట్టి వేదింపులకు గురిచేస్తోందన్నారు. బీఆర్ఎస్‌వై జిల్లా నాయకులు మెట్ట రాజు, మునీర్, కత్తెర వరుణ్, మన్సూర్, ఇమ్రాన్, షకీల్, సోను, తదితరులున్నారు.

నేడే గ్రూప్-3 పరీక్షలకు సర్వం సిద్ధం

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ): నేడు జరుగనున్న గ్రూప్ -3 పరీక్షలకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. జిల్లా వ్యాప్తంగా ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షకు జిల్లాలో మొత్తం 7062 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. అందులో మహిళలు 3359, పురుషులు 3701, ట్రాన్స్‌జెండర్లు ఇద్దరు ఉన్నారు. ఇందు కోసం జిల్లాలో 25 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రెండు నియోజకవర్గాలుండగా సిరిసిల్లలో 18, వేములవాడ నియోజకవర్గంలో 7, ప్రభుత్వ పాఠశాలలు 5, ప్రైవేట్ పాఠశాలలు 7, అగ్రహారం పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాల, ప్రైవేటు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పరీక్ష రాసే అభ్యర్థుల కోసం ఏలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సౌకర్యాలు కల్పించారు. పటిష్టమైన పోలీసు బందోబస్తు మధ్య సాఫీగా పరీక్షలు నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం నిఘా పెట్టింది. 25 మంది అబ్జర్వర్లు, 25 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 25 మంది చీఫ్ సూపర్ ఇండెంట్స్, 5 ఫ్లయింగ్ స్క్వాడ్స్ టీమ్స్ నియమించారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు కేటాయించారు. పరీక్షలు నిర్వహిస్తున్నందున పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్సు సెంటర్లు మూసి వేస్తారు. అదనపు కలెక్టర్, ఎస్పీ, డీఎస్పీ ఇతర పోలీసు అధికారులు పర్యవేక్షిస్తూ, పరీక్షలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.

రాజన్న ఆలయ ప్రాంగణం దేదీప్యం

దీపాలు వెలిగిస్తున్న భక్తులు

వేములవాడ టౌన్, నవంబర్ 16 : కార్తీకమాసం సందర్భంగా శనివారం రాజన్న ఆలయ ఓపెన్‌స్లాబ్‌పై సామూహిక కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు వెలిగించిన దీపాలతో ఆలయ ప్రాంగణం దేదీప్యమానంగా వెలుగొందింది. భక్తులు స్వస్తిక్, ఓం, శివలింగం ఆకారాలతో దీపాలను వెలిగించి దీపోత్సవం నిర్వహించారు. ఓపెన్‌స్లాబ్‌పై రాజమౌళి బృందం తో చిందు యక్షగానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

యువకుడికి సన్మానం

బోయినపల్లి, నవంబర్ 16 : బూర్గుపల్లి గ్రామంలో గ్రూప్-4 ప్రభుత్వ ఉద్యోగం సాధించిన అతికం సురేశ్ గౌడ్ అనే యువకుడిని బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో శనివారం శాలువా కప్పి సన్మా నించారు. బూర్గుపల్లికి చెందిన సురేశ్ గౌడ్ ఉద్యోగం సాధించగా, ఈ మేరకు బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి, న్యాయవాది అతికం రాజశే